

గోలేటి శ్రీ భీమన్న క్రీడామైదానంలో బాస్కెట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఫారెస్ట్ అధికారి నవీన్

# క్రీడలతో మానసికోల్లాసం

- బెల్లంపల్లి ఏరియా ఫారెస్ట్ అధికారి నవీన్
- కొనసాగుతున్న డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ పోటీలు

రెబ్బెన, సెప్టెంబర్ 30 : మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని బెల్లంపల్లి ఏరియా ఫారెస్ట్ అధికారి నవీన్ అన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న 90వ వార్షిక క్రీడల్లో భాగంగా శనివారం గోలేటి శ్రీ భీమన్న క్రీడామైదానంలో బాస్కెట్‌బాల్ డిపార్టుమెంట్ క్రీడలు నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై, క్రీడాకారులను పరిచయం చేసుకొని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. సింగరేణి క్రీడాకారులు ఓ వైపు విధులు నిర్వహిస్తూనే క్రీడల్లో రాణించి కంపెనీ, కోల్ ఇండియా స్థాయిలో పతకాలు సాధించి బెల్లంపల్లి ఏరియాకు పేరు తేవాలని ఆకాంక్షించారు. సీనియర్ క్రీడాకారులు కొత్త వారిని ప్రోత్సహించి, క్రీడలపై మక్కువ కలిగేలా చూడాలని సూచించారు. డబ్ల్యూపీఎస్‌అండ్‌జీఏ ఏరియా స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ మురహరిరావు, జనరల్ కెప్టెన్ చంద్ర కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

**నేడు పలు క్రీడాపోటీలు..**

వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ క్రీడల్లో భాగంగా ఆదివారం బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ నిర్వహిస్తున్నట్లు ఏరియా డీవైపీఎం, డబ్ల్యూపీఎస్‌అండ్‌జీఏ చీఫ్ కో-ఆర్డినేటర్ రెడ్డిమల్ల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు. గోలేటి సీఈఆర్ క్లబ్‌లో జరిగే ఈ క్రీడలు ఉదయం 9 గంటలకు ప్రారంభవుతాయని, క్రీడాకారులు సకాలంలో హాజరవ్వాలని సూచించారు.

# కాంట్రాక్టు కార్మికుడి ఆత్మహత్య

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : శ్రీరాంపూర్ ఓసీపీ ప్రైవేట్ సీఆర్ఆర్ కాంట్రాక్టు క్యాంప్ వద్ద శనివారం తెల్లవారుజామున కాంట్రాక్టు కార్మికుడు దొంతగాని వీరాస్వామి(50) చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ రాజేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం తుమ్మలపెనుబాడు గ్రామానికి చెందిన వీరాస్వామి 15 ఏండ్లుగా ఓసీపీలో షావల్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. సీఆర్ఆర్ కాంట్రాక్టు యాజమాన్యం రెండు రోజులుగా విధుల్లోకి తీసుకోకపోవడంతో మనస్తాపం చెంది, శనివారం క్యాంపు వద్ద చెట్టుకు ఉరేసుకున్నాడు. కాగా, తన భర్తను కాంట్రాక్టు యాజమాన్యం విధుల్లోకి తీసుకోకపోవడంతోనే మానసికంగా ఆవేదనకు గురై, ఆత్మహత్య చేసుకున్నాడని అంజమ్మ ఆరోపించింది. వీరాస్వామికి ఇద్దరు బిడ్డలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. స్థానిక కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, మాజీ ఎంపీటీసీ అగ్గు మల్లేశ్, కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు అఫ్రోజ్‌ఖాన్, గుమ్మడి శ్రీనివాస్ తదితరులు సీఆర్ఆర్ కాంట్రాక్టు యాజమాన్యంతో మాట్లాడి, మృతుడి కుటుంబానికి రూ.8.20 లక్షల పరిహారం చెల్లింపునకు ఒప్పందం చేశారు.

# 97 శాతం బొగ్గు ఉత్పత్తి

## 2023-24లో ఇప్పటి వరకు జరిగిన ప్రొడక్షన్

### సింగరేణి వ్యాప్తంగా సెప్టెంబర్ నెలలో 91 శాతం నమోదు



రెబ్బెన : మాట్లాడుతున్న బెల్లంపల్లి జీఎం రవిప్రసాద్

కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 30 : సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 97 శాతం సాధించింది. లక్ష్యానికి మూడు అడుగుల దూరంలో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో అధిక వర్షపాతం ఉన్నప్పటికీ సీఎండీ శ్రీధర్ దిశానిర్దేశంతో డైరెక్టర్ల సూచనలతో అన్ని ఏరియాల జీఎంలు పక్కా ప్రణాళికలతో కార్మికులు, యంత్రాల సాయంతో ఉత్పత్తి లక్ష్యసాధన దిశగా ముందుకు సాగుతున్నారు. సెప్టెంబర్ నెలలో 91 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించారు.

**శ్రీరాంపూర్‌లో 89 శాతం..**

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : శ్రీరాంపూర్ ఏరియాలో సెప్టెంబర్ నెలలో గనులు, ఓసీపీల్లో 89 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఇన్‌చార్జి జీఎం రఘుకుమార్ తెలిపారు. జీఎం ఆఫీస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆర్కే, 5, 6, 7, ఆర్కే న్యూటెక్ గనుల్లో 100 శాతం ఉత్పత్తిని అధిగమించినట్లు తెలిపారు. ఆర్థిక సంవత్సరంలో 97 శాతం ఉత్పత్తి జరిగిందన్నారు. ఏరియాలో ఇప్పటి వరకు 3,442 మంది కార్మికుల పిల్లలకు కారుణ్య ఉద్యోగాలు కల్పించామని, సింగరేణి వ్యాప్తంగా 11,589 మందికి ఉద్యోగాలు లభించాయని వెల్లడించారు. శ్రీరాంపూర్ దవాఖానలో రూ.3 లక్షలతో ఈసీజీ యంత్రాలు ఏర్పాటు చేశామన్నారు. 600 మంది గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్ నిర్వహించామని తెలిపారు. ఈ నెల 4న శ్రీరాంపూర్ సీఈఆర్ క్లబ్‌లో ఆర్కే న్యూటెక్ గనికి సంబంధించి పునర్ ధ్రువీకరణకు చెందిన ప్రజాభిప్రాయ సేకరణ ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో ఏరియా ఈఈ దంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం అరవిందరావు, చిరంజీవులు, క్వాలిటీ మేనేజర్ వెంకటేశ్వర్‌రెడ్డి, డీవైపీఎం కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీరాంపూర్ : మాట్లాడుతున్న ఇన్‌చార్జి జీఎం

**బెల్లంపల్లి ఏరియాలో 145 శాతం..**

రెబ్బెన, సెప్టెంబర్ 30 : బెల్లంపల్లి ఏరియాలోని గనుల్లో 145 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జీఎం రవిప్రసాద్ తెలిపారు. ఏరియాలోని గోలేటి జీఎం కార్యాలయంలో గల కాన్ఫరెన్స్‌హాల్‌లో ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలు వెల్లడించారు. 2 లక్షల టన్నులకు గాను 2.90 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 14.50 లక్షల టన్నులకు గాను 123 శాతంతో 17.84 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు చెప్పారు. అధిక వర్షాలు కురిసినప్పటికీ ఉత్పత్తికి లక్ష్యాన్ని అధిగమించినట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో బెల్లంపల్లి ఏరియా డీజీఎం(ఐఈడీ) ఉజ్వల్‌కుమార్‌బెహరా, ఏరియా డీవైపీఎం రెడ్డిమల్ల తిరుపతి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు మండల శ్రీనివాస్, ప్రశాంత్ పాల్గొన్నారు.

**సెప్టెంబర్ నెలలో ఉత్పత్తి వివరాలు..**

| ఏరియా | టార్గెట్ | ఉత్పత్తి | శాతం |
|---|---|---|---|
| కొత్తగూడెం | 9,02,404 | 10,45,993 | 116 |
| ఇల్లెందు | 2,03,250 | 2,97,500 | 146 |
| మణుగూరు | 8,54,327 | 9,56,482 | 112 |
| బెల్లంపల్లి | 1,92,308 | 2,78,902 | 145 |
| మందమర్రి | 3,15,384 | 2,87,980 | 91 |
| శ్రీరాంపూర్ | 4,28,365 | 3,83,771 | 90 |
| ఆర్జీ-1 | 3,05,096 | 2,95,933 | 97 |
| ఆర్జీ-2 | 6,05,769 | 5,29,144 | 87 |
| ఆర్జీ-3 | 3,94,231 | 3,46,684 | 88 |
| అడ్రియాలా | 1,37,596 | 1,36,713 | 99 |
| భూపాలపల్లి | 3,53,846 | 1,73,596 | 49 |
| మొత్తం | 51,73,615 | 47,32,698 | 91 |

**2023-24 (ఏప్రిల్ నుంచి సెప్టెంబర్)లో..**

| ఏరియా | టార్గెట్ | ఉత్పత్తి | శాతం |
|---|---|---|---|
| కొత్తగూడెం | 58,94,904 | 67,24,200 | 114 |
| ఇల్లెందు | 13,64,520 | 17,40,546 | 128 |
| మణుగూరు | 53,96,027 | 67,19,260 | 125 |
| బెల్లంపల్లి | 14,42,308 | 17,72,966 | 123 |
| మందమర్రి | 20,87,384 | 18,07,618 | 87 |
| శ్రీరాంపూర్ | 30,73,865 | 25,27,809 | 82 |
| ఆర్జీ-1 | 20,32,996 | 19,19,186 | 94 |
| ఆర్జీ-2 | 41,32,069 | 37,25,288 | 90 |
| ఆర్జీ-3 | 24,14,231 | 23,87,167 | 99 |
| అండ్రియాలా | 8,68,096 | 4,74,136 | 55 |
| భూపాలపల్లి | 21,40,846 | 13,48,421 | 63 |
| మొత్తం | 319,78,015 | 311,46,597 | 97 |

# విరమణ కార్మికులకు సన్మానాలు



అటెండర్ సమ్మయ్యను సన్మానిస్తున్న ఇన్‌చార్జి జీఎం రఘుకుమార్

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : శ్రీరాంపూర్ గనులు, డిపార్ట్‌మెంట్లలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందుతున్న కార్మికులను అధికారులు, నాయకులు, తోటి కార్మికులు ఆత్మీయంగా సన్మానించారు. ఘనంగా వీడ్కోలు పలికారు. శ్రీరాంపూర్ జీఎం ఆఫీస్‌లో విరమణ పొందిన అటెండర్ సమ్మయ్యను ఇన్‌చార్జి జీఎం రఘుకుమార్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి సన్మానించారు. అనంతరం టర్మినల్ బెనిఫిట్ చెక్కులు అందించి, ఆయన సేవలను కొనియాడారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, హెచ్ఎంఎస్ క్రాంతికుమార్, డీవైజీఎం అరవిందరావు, చిరంజీవులు, రాజేశ్వర్, ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, పర్సోజ్ ఎస్ఈ చంద్రశేఖర్, సీనియర్ పీవో కాంతారావు, రాజేశ్, దేవేందర్‌రెడ్డి, రాజు, పిట్ కార్యదర్శి ఆకుల అఖిల పాల్గొన్నారు.

**ఆర్కే-5బీ గనిపై..**

ఆర్కే-5బీ గనిపై కాదాసు రాజయ్య, సుధాకర్‌ను డీవైజీఎం అబ్దుల్ ఖాదర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు, పిట్ కార్యదర్శులు సత్యనారాయణ, మహేందర్‌రెడ్డి ఘనంగా సన్మానించి, సత్కరించారు. అనంతరం శ్రీరాంపూర్ ఏరియా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఏరియా కన్వీనర్ డేగల ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి ఏ వెంకటేశ్, సుమన్ సన్మానించారు. నాయకులు సదయ్య, సేఫ్టీ ఆఫీసర్ శివయ్య, అధికారులు వేణుగోపాల్, సత్యనారాయణ, వినయ్ రెడ్డి, సీనియర్ పీవో రణదీప్ పాల్గొన్నారు.

**ఎస్సార్పీ-3 గనిపై..**

ఎస్సార్పీ-3 గనిలో రావుల రాయలింగు (జనరల్ మజ్దూర్)ను గని డీవైజీఎం సంతోష్‌కుమార్, ఇన్‌చార్జి పిట్ కార్యదర్శి సాదుల భాస్కర్ సన్మానించారు. సేఫ్టీ ఆఫీసర్ మహేందర్, ఈఈ ప్రేమ్‌కుమార్, అరుణ్‌కుమార్, నాయకులు ముర శీచౌదరి పాల్గొన్నారు.

**ఆర్కే న్యూటెక్ గనిలో..**

శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ గనిలో వెంకటేశ్ లైన్‌మన్, రాజం (జనరల్ మజ్దూర్)ను గని మేనేజర్ స్వామిరాజు, పిట్ కార్యదర్శి జంపయ్య సన్మానించారు. సీనియర్ పీవో పాల్ సృజన్, సేఫ్టీ ఆఫీసర్ శంకర్, ఈఈ రాజగోపాలాచారి, కృష్ణ, సర్వే ఆఫీసర్ పిచ్చేశ్వర్‌రావు, నాయకులు వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీపీపీని సందర్శించిన సెక్యూరిటీ జీఎం



దీక్షితులును సన్మానిస్తున్న సీటీసీ

జైపూర్, సెప్టెంబర్ 30: జైపూర్‌లో సింగరేణి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని శనివారం కార్పొరేట్ సెక్యూరిటీ జనరల్ మేనేజర్ దీక్షితులు సందర్శించారు. బెల్లంపల్లి, శ్రీరాంపూర్‌లోని అన్ని ఏరియాల తనిఖీలో భాగంగా ఇక్కడికి వచ్చారు. సీటీసీ సంజయ్‌కుమార్ ష్యూర్ ఘన స్వాగతం పలికారు. ముందుగా సెక్యూరిటీ పోస్టులు, చెక్ పోస్టులు, ఏరియా స్టోర్‌ను తనిఖీ చేశారు. సీసీ కెమెరాలను పరిశీలించి, సెక్యూరిటీ అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జీఎంను అధికారులు సన్మానించారు. జీఎం బస్విరెడ్డి, చీఫ్ ఆఫ్ ఓఅండ్ఎం జైన్ సింగ్, పర్సనల్ మేనేజర్ రామశాస్త్రి, ఎస్వోటూ జీఎం సెక్యూరిటీ వేణుమాధవ్, వెల్ఫేర్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్‌సింగ్, సీనియర్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# 2,266 మందికి ఉద్యోగోన్నతి

శ్రీరాంపూర్, సెప్టెంబర్ 30 : సింగరేణిలో బదిలీ వర్కర్లుగా పనిచేస్తున్న 2,226 మందికి సంస్థ తీపికబురు అందించింది. భూగర్భ గనుల్లో కనీసం 190 మస్టర్లు, ఉపరితలం, విభాగాల్లో కనీసం 240 మస్టర్లు పనిచేసిన బదిలీ వర్కర్లను జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సంస్థ సీఎండీ శ్రీధర్ ఆదేశాల మేరకు శనివారం డైరెక్టర్(ఫైనాన్స్, పా) బలరాం ఉత్తర్వులు జారీ చేశారు. సెప్టెంబర్ 1 నుంచే జనరల్ మజ్దూర్లుగా గుర్తిస్తున్నట్లు ఆదేశాలు ఇచ్చారు. దీనిపై కార్మికుల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది.